నిరుపయోగంగా జిమ్ సామగ్రి

అందుబాటులోకి తీసుకురావడంలో అధికారులు విఫలం





భగత్‌సింగ్‌నగర్ మోడ్రన్ ఫంక్షన్‌హాల్‌లోని ఓ గదిలో జిమ్ సామగ్రి

చింతల్: ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో లక్షలాది రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది. చింతల్ డివిజన్‌లో చేపట్టిన పనులు ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. యువత కోసం ఏర్పాటు చేసిన జిమ్‌లు అటకెక్కాయి. వివరాల్లోకి వెళితే తెలంగాణ ప్రభుత్వం ఐదేళ్ల క్రితం గ్రేటర్ హైదరాబద్‌లో ఒక్కో డివిజన్‌కు ఒక జిమ్ చొప్పున ఆధునిక జిమ్‌ను కేటాయించారు. వాటి ఏర్పాటుకు రూ.8లక్షలతో జిమ్ సామగ్రిని సమకూర్చిన విషయం తెలిసిందే. కాగా కుత్బుల్లాపూర్‌లో 8 డివిజన్‌లకు గానూ రూ.80లక్షలతో 8 చోట్ల జిమ్‌ల ఏర్పాటు చేశారు. ఒక్కో డివిజన్‌లో సంబంధిత కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఆయా డివిజన్లలో మోడ్రన్ జిమ్‌లను ఏర్పాటు చేసి నామమాత్రపు ఫీజుతో జిమ్‌లను ప్రారంభించారు.

ఏడేళ్లు గడిచినా పత్తాలేని జిమ్...

చింతల్ డివిజన్‌కు కేటాయించిన జిమ్‌ను భగత్‌సింగ్‌నగర్ కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధం చేశారు. కానీ ఆ సమయంలో కమ్యూనిటీ హాలు స్థలంలో సుమారు రూ.5 కోట్లతో మోడ్రన్ ఫంక్షన్‌హాల్ నిర్మించారు. ఈ మోడ్రన్ ఫంక్షన్ హాలు మంత్రి కేటీఆర్ ప్రారంభించి సుమారు 16 నెలలు కావస్తున్నా ఇంతవరకు ప్రజలు అందుబాటులోకి రాకపోవడం అధికారులు, ప్రజాప్రతినిధుల పనితీరుకు నిదర్శనంగా మారింది. జిమ్‌ను మాత్రం ఎనిమిదేళ్లు కావస్తున్న ఇప్పటికి ఎక్కడ ఏర్పాటు చేయాలి? ఎక్కడ అయితే ప్రజలకు, యువతకు అందుబాటులో ఉంటుందన్న ఆలోచన అధికారులు రాకపోవడం, గతంలో ఓ గదిలో ఉంచిన జిమ్ సామగ్రిని కొంతమంది స్థానిక బీఆర్ఎస్ నేతలతో పాటు పలుకుబడి ఉన్న రాజకీయ నేతలు తమకు ఇళ్లకు తరలించినా పట్టించుకునేవారు లేరు.

◆ లేకపోవడంతో నేడు లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భగత్‌సింగ్‌నగర్‌తో పాటు కొన్ని బస్తీలకు చెందిన ప్రముఖ బీఆర్ఎస్ నేతలు ఇళ్లలో జిమ్ము సామాను ఉన్నట్లు భగత్‌సింగ్‌నగర్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. పదుల సంఖ్యలో ఉండాల్సిన డంబెల్స్, బెంచ్ ప్రెస్ తదితర వస్తు సామగ్రి కనుచూపుమేరలో కనిపించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. ఇటీవల జిమ్ సామానులు మోడ్రన్ ఫంక్షన్‌లకు సంబంధించిన ఓ గదిలోకి తరలించడంతో నిరుపయోగంగా మారింది.

జిమ్‌ను అమర్చండి.. పోయిన సామగ్రిని తెప్పించండి..

ప్రభుత్వం జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని డివిజన్లలో ఏర్పాటు చేసి సుమారు 8 ఏళ్లు కావస్తోంది. గతంలో మోడ్రన్ ఫంక్షన్ భవనంలో గదులు సరిపోకపోవడంతో కొన్ని రోజులపాటు జిమ్ సామగ్రిని పక్కన పెట్టారు. ప్రస్తుతం మోడ్రన్ ఫంక్షన్ హాలులో రెండు, మూడు గదులు అదనంగా ఉన్నాయి. మూలన పడేసిన జిమ్ సామగ్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ లోపే నూతన భవనానికి నిధులు మంజూరు చేసి యువత కోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేసి జిమ్మును కొనసాగించేలా అధికారులు చొరవ తీసుకోవాలి. అల్లా బకాష్ భగత్‌సింగ్‌నగర్, సంక్షేమ సంఘం అధ్యక్షుడు..

శాంతిభద్రతల పరిరక్షణకు పెద్దపీట

బాచుపల్లి ఇన్‌స్పెక్టర్ సుమన్



నిజాంపేట్: బాచుపల్లి పోలీస్‌స్టేషన్‌కు నూతన ఇన్‌స్పెక్టర్ బదిలీపై వచ్చిన సుమన్ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్‌లతో పాటు మురికివాడల్లో శాంతి భద్రతల పరిరక్షణలో విధి నిర్వహణ, నేరాల అదుపునకు చేపట్టే చర్యలతో పాటు వివిధ అంశాలపై ఇన్‌స్పెక్టర్ సుమన్‌తో సాక్షి ప్రత్యేక ఇంటర్వ్యూ.

ప్రశ్న: బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోనున్నారు.?

జవాబు: శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తాం. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటాం. మా సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటారు.

ప్రశ్న: కేసుల సత్వర పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

జవాబు: కేసుల తీవ్రతను బట్టి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. చిన్న చిన్న కేసుల విషయంలో వేగవంతంగా పరిష్కారిస్తాం. జఠిలమైన కేసుల్లో లోతైన విచారణ అవసరం.

ప్రశ్న: మురికి వాడాల్లో, ఇంజినీరింగ్ కాలేజీ పరిసర ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. గతంలో పోలీసులు బాధ్యులపై కేసులు కూడా పెట్టారు. పూర్తిగా నియంత్రించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

జవాబు: గంజాయి , డ్రాక్స్ విక్రయాలపై మా డిపార్ట్‌మెంట్ నిఘా పెట్టింది. వీటిని విక్రయించే వారి ఆటలు ఇక సాగవు. స్లమ్స్, కాలేజీ యువత వీటికి దూరంగా ఉండాలి. అనవసరంగా ఇలాంటి వాటికి అలవాటు పడితే ఆరోగ్యం పాడవటమే కాకుండా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

ప్రశ్న: నేరాల అదుపునకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు.? ప్రజలను ఏ విధంగా భాగస్వామ్యం చేస్తారు.?

జవాబు: బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎక్కడ ఎలాంటి నేరాలు జరుగకుండా చేపట్టాల్సిన అన్ని చర్యలు తీసుకుంటాం. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో ప్రజల సహకారం తప్పని సరిగా తీసుకుని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాం.రాత్రి సమయాల్లో గస్తీ పెంచుతాం.

ప్రశ్న: ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ వాతావరణం ఉండేందుకు ఏమి చేస్తారు?

జవాబు: బాచుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఇలాంటి వాతావరణాన్ని తప్పకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటాను. ప్రజలు ఎవరైన నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తమ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చు. ఎక్కడైన శాంతి భద్రతల సమస్యలు, చట్టవ్యతిరేక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే 100కు డయల్ చేసి చెప్పవచ్చు.

ప్రశ్న: రోడ్ల పక్కన ఉన్న పలు వ్యాపార సముదాయాల ముందు అక్రమ పార్కింగ్‌ల వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. ఈ సమస్యను ఎలా కట్టడి చేస్తారు.?

జవాబు: ఎక్కడైన అక్రమ పార్కింగ్‌లు ఉంటే వాటిపై చర్యలు ఉంటాయి. ట్రాఫిక్ జామ్ అయ్యే విధంగా ఏ వ్యాపార సంస్థ అయిన పార్కింగ్‌లు చేస్తే జరిమానాలు విధిస్తాం. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహనదారులకు ఇబ్బంది కల్గించే వ్యాపారాలపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

కుత్బుల్లాపూర్: విద్యుత్ ఫీడర్ లైన్ల నిర్వహణ, రీకండక్టరింగ్ పనుల నేపథ్యంలో సోమవారం విద్యుత్ సరఫరాలో ఆటంకం ఏర్పడనుందని కొంపల్లి ఏఈ ఓ ప్రకటనలో తెలియజేశారు. 11 కేవీ జయరామ్‌నగర్ ఫీడర్ పరిధిలో... ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వెన్నెలగడ్డ, భజరంగ్‌హిల్స్, బొద్ద నగర్, దుర్గా విహార్, వసంత విహార్, ఆర్మ్స్ ఐర్గ్ కొండిన్య అపార్ట్‌మెంట్స్, గణేష్‌నగర్, మహానగర్ ఎన్‌క్లేవ్, రుక్మిణి ఎన్‌క్లేవ్, జయరామ్‌నగర్, జేకే నగర్, కృష్ణానగర్ ప్రాంతాలు.

◆ అదే విధంగా 11 కేవీ కేకే సొసైటీ ఫీడర్ పరిధిలో ఇండస్ట్రీయల్ ఏరియా, హనుమాన్ వేబ్రిడ్జి, చాదరి వేబ్రిడ్జి, ఐడీఏ ఫీడర్ పరిధిలో అయ్యప్ప కాలనీ రోడ్డు, ఇండస్ట్రీ ఏరియా, ఐడీఏ-2 ఫీడర్ పరిధిలోని ఇండస్ట్రీయల్ ప్రాంతం, 11 కేవీ కార్తీక వనం ఫీడర్ పరిధిలో దూలపల్లి 120 గజాలు, అయ్యప్పకాలనీ, గంగస్థాన్, కార్తీకవనం, ఫారెస్ట్ అకాడమీ, ఐజాంట్ రోడ్డు, ఐజాంట్ పరిశ్రమ, అశోకా ఐలా మాన్షన్ పేజ్-1, స్టీల్ సిటీ ఫీడర్ పరిధిలోని ఇండస్ట్రీయల్ ఏరియా, 11 కేవీ గంగస్థాన్ ఫీడర్ పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

నిజాంపేట్: విద్యుత్ సబ్‌స్టేషన్ల మరమ్మతుల నేపథ్యంలో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని ప్రగతినగర్ ఏఈ ఓ ప్రకటనలో తెలియజేశారు. 11 కేవీ డాక్టర్స్ కాలనీ ఫీడర్, 11 కేవీ ఇన్‌కాయిస్, 11కేవీ పంచవటి, 11 కేవీ జగన్ స్టూడియో ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు డాక్టర్స్‌కాలనీ, శిల్ప లేఅవుట్, ఎలీప్ ఇండస్ట్రీయల్ ఏరియా, ఎలీప్ జంక్షన్, అక్షర స్కూల్ ఏరియా, విష్ణుప్రియనగర్ స్కేటింగ్ పార్క్ ఏరియా, విస్టా విల్లాస్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

నేడు జీఓ.58 లబ్ధిదారులకు పట్టాల పంపిణీ

నిజాంపేట్: షాపూర్‌నగర్‌లోని ఎంజే గార్డెన్స్‌లో సోమవారం జీఓ.58 కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేయనున్నారని నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయ అధికారులు ఓ ప్రకటనలో తెలియజేశారు. సోమవారం ఉదయం 10గంటలకు జరిగే కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్‌లు ముఖ్య అతిథులుగా హాజరై నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల లబ్ధిదారులకు పట్టాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి నిజాంపేట్ మేయర్ కొలన్ నీలారెడ్డితో పాటు కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొననున్నారని పేర్కొన్నారు.

మల్లారెడ్డినగర్ అధ్యక్షుడిగా లక్ష్మారెడ్డి



లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న కాలనీవాసులు

సుభాష్‌నగర్: గాజులరామారం డివిజన్ మల్లారెడ్డినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా లక్ష్మారెడ్డి ఎంపికయ్యారు. ఆదివారం నిర్వహించిన ఎన్నికలలో ఆయనకు 186 ఓట్లు పోలింగ్ కాగా సమీప ప్రత్యర్థి దయాకర్ రెడ్డికి 82 ఓట్లు వచ్చాయి. దీంతో 104 ఓట్లతో లక్ష్మారెడ్డి గెలుపొంది అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా అందరితో కలిసి కాలనీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

5న వైఎస్సార్‌టీపీ ప్రత్యేక సమావేశం

కుత్బుల్లాపూర్: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ, నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ చేస్తున్న అన్యాయాలపై వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల అధ్యక్షతన ఈనెల 5న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిశీలకులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, అసెంబ్లీ కో.ఆర్డినేటర్లు, విద్యార్థి విభాగాల నాయకులతో ప్రత్యేక సమావేశం జరగనుందని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వైఎస్సార్‌టీపీ అధ్యక్షుడు దేశిరెడ్డి సురేష్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 11గంటలకు జరిగే ఈ సమావేశానికి కుత్బుల్లాపూర్, మల్కాజ్‌గిరి, ఉప్పల్, మేడ్చల్ నియోజకవర్గాల నుంచి 10 మంది చొప్పున నిరుద్యోగులతో హాజరు కావాలన్నారు. భవిష్యత్ కార్యాచరణపై వైఎస్ షర్మిల చర్చించనున్నారని సురేష్‌రెడ్డి తెలిపారు.

ఉచిత వినికిడి పరీక్ష శిబిరానికి స్పందన

సుభాష్‌నగర్: సూరారం తెలుగుతల్లి నగర్‌లోని కమిటీ హాలులో ఆదివారం ఆశ్రయ ఆకృతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మనం లైఫ్ సేవర్స్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఉచిత వినికిడి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 66 మంది పాల్గొన్నారు. వారిలో 24 మందికి వినికిడి సమస్యలు ఉన్నట్లు ఆడియాలజిస్ట్ భార్గవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ హరికృష్ణ, సంతోష్, ట్రస్ట్ చైర్మన్ శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోంది

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



ప్రభుత్వ విప్ శంభీపూర్‌రాజును సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు

దుండిగల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని శాసన మండలి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. జీఓ.58 కింద దరఖాస్తు చేసుకున్న నియోజకవర్గానికి చెందిన 1558 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేసిన నేపథ్యంలో ఆదివారం శంభీపూర్‌లోని కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పేదవర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పేదలకు ఇళ్ల స్థలాలు, సొంత ఇళ్ల కలను సాకారం చేస్తున్నారని పేర్కొన్నారు. జీఓ.58 కింద దరఖాస్తు చేసుకున్న అర్హులకు తమ ప్రభుత్వం న్యాయం చేసిందన్నారు. ఇళ్ల క్రమబద్ధీకరణ రిజిస్ట్రేషన్లను సైతం త్వరలోనే పూర్తిచేస్తామని తెలిపారు. కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, పీఏసీఎస్ చైర్మన్‌లు మిద్దెల బాల్‌రెడ్డి, నరేందర్ రాజు, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, కౌన్సిలర్లు శంబీపూర్ కృష్ణ, అనంత స్వామి, రవీందర్‌యాదవ్, గోపాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

◆ అదే విధంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు బస్తీలు, కాలనీలకు చెందిన ప్రజలు ఎమ్మెల్సీని కలిసి సమస్యలపై వినతిపత్రాలు అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు

జీడిమెట్ల: ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు జరుగుతుందని మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం సుభాష్‌నగర్ లాస్ట్ బస్టాప్ సమీపంలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు సహకారంతో అడపశేషు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. మెడికల్ క్యాంపును సురేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచిత మెడికల్ క్యాంపులు పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతగానో సహాయ పడతాయన్నారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు కోసం సహాయ సహకారాలు అందించిన సృజన ఆస్పత్రి వారికి సురేష్‌రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పోలె శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ డాక్టర్లు భరత్‌కాంత్‌రెడ్డి, శ్రీలీల మాధురి, చెన్నకేశవ, లత, విజయ్, శీను, వెంకటేశ్వరరావు, హరీష్, వాజిద్, లక్ష్మణ్, సురేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంపఏటీ జీవితకాలపు అధ్యక్షుడిగా లక్ష్మణ్‌రెడ్డి



విజేతలుగా నిలిచిన వారికి మెమెంటోలు అందజేసి సత్కరిస్తున్న మర్రి లక్ష్మణ్‌రెడ్డి, పీజేవీ రత్నం, లక్ష్మి

దుండిగల్: నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తెలంగాణ (ఎన్ఎంఏటీ) రాష్ట్ర జీవితకాలపు అధ్యక్షుడిగా ఎంఎల్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి నియమితులయ్యారు. ఆదివారం దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఎన్ఎంఏటీ ఎన్నికల్లో జీవితకాలపు అధ్యక్షుడిగా లక్ష్మణ్‌రెడ్డి, అధ్యక్షుడిగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెపు మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పీజేవీ రత్నం, రాష్ట్ర కార్యదర్శిగా ప్రభుకుమార్‌గౌడ్, కోశాధికారిగా లక్ష్మి, ప్యాట్రన్‌గా జంపన ప్రతాప్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో గెలుపొందిన 87 మందికి బహుమతులు అందజేసి మెమెంటోలతో సత్కరించారు.

హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నాం



ఎమ్మెల్యే వివేకానంద్‌కు పూలతో స్వాగతం పలుకుతున్న ప్రజలు

రంగారెడ్డినగర్: ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. ప్రగతియాత్రలో భాగంగా 37వ రోజు ఆదివారం ఆయన రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పంచశీల కాలనీ, చెన్నారెడ్డినగర్‌లలో పర్యటించారు. రంగారెడ్డినగర్‌లో రూ.1.80 కోట్లతో రోడ్లు, బస్తీ దవాఖానా, పంచశీల కాలనీలో రూ.1.53 కోట్లతో డ్రైనేజీ, రోడ్లు, చెన్నారెడ్డినగర్‌లో రూ.62 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యేకు బస్తీల ప్రజలు నీరాజనాలు పలికారు.

◆ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకున్నామని అన్నారు. మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గత పాలకుల హయాంలో అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ భాను చందర్, మేనేజర్ పూజ, కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, కాలనీ వాసులు జ్యోతి, కరుణ, ఆనంద్, రాజేష్, రవి, సంతోష్, శ్రీహరి, ఇబ్రహీం, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా సెయింట్ ఆంథోనీ స్కూల్ వార్షికోత్సవం



విద్యార్థికి ప్రశంస పత్రాన్ని అందజేస్తున్న ప్రొ. బాలకృష్ణారెడ్డి

కుత్బుల్లాపూర్: గుండ్లపోచంపల్లిలోని సెయింట్ ఆంథోనీ స్కూల్ 3వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నల్సార్ లా యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ప్రొ. బాలకృష్ణారెడ్డి, మాధ్యూలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొ. బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలుతో కూడిన విద్యనభ్యసించడం, ఇష్టపడి చదవడం, సమయస్ఫూర్తి మొదలగు లక్షణాలు నేర్చుకోవాలన్నారు. సెల్‌ఫోన్లకు, సోషల్ మీడియా దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం పిల్లలకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించి వారిలో స్ఫూర్తి నింపాలని కోరారు.

◆ అనంతరం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను, చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మెమెంటోలు, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్యముగా చెట్లు సంరక్షణ, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, నీటి రక్షణపై నాటక ప్రదర్శనలు ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నరిశెట్టి సుందరరాజు, ప్రిన్సిపల్ సరిత, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రవితేజ స్వామికి తెలుగు వెలుగు ఉగాది పురస్కారం



పురస్కారాన్ని అందుకుంటున్న రవితేజ స్వామి

జగద్గిరిగుట్ట: కుత్బుల్లాపూర్ బీరప్పనగర్‌కు చెందిన రవితేజ స్వామి తెలుగు వెలుగు ఉగాది మహానంది జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. అర్చన పురోహిత రంగంలో ఆయన చేస్తున్న సేవలకు గాను తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో జరిగిన కార్యక్రమంలో రవితేజ గురుస్వామి అవార్డును అందుకున్నారు.

జిల్లా కాంగ్రెస్ మైనారిటీ జాయింట్ కన్వీనర్‌గా సమీర్

జగద్గిరిగుట్ట: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మైనారిటీ జాయింట్ కన్వీనర్‌గా జానబ్ సమీర్ ఖాన్‌ను నియమిస్తున్నట్లు టీపీసీసీ మైనారిటీ చైర్మన్ షేక్ అబ్దుల్లా సోహేల్ తెలిపారు. ఈ మేరకు శనివారం నగరంలో జరిగిన కార్యక్రమంలో జానబ్ సమీర్ ఖాన్‌కు నియామక పత్రం అందజేసారు. పార్టీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని సమీర్ తెలిపారు.



నియామక పత్రం అందుకుంటున్న సమీర్

విద్యార్థుల ఉజ్వల భవితకు బాటలు వేస్తున్నాం



భారతీయ సంస్కృతి ఉట్టిపడే వేషధారణలో ఉన్న విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్ వినోద్‌కుమార్ జాదవ్

రంగారెడ్డినగర్: అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటూ వారి ఉజ్వల భవితకు బాటలు వేస్తున్నామని బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్, కరస్పాండెంట్ వినోద్‌కుమార్ జాదవ్ అన్నారు. రంగారెడ్డినగర్‌లోని బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్ 14వ వార్షికోత్సవం ఉత్సవ్-2023 పేరిట ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం చదువులు, క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బిర్రు ఆంజనేయులు, కేపీహెచ్‌బీ సీఐ కిషన్ కుమార్, ప్రముఖ మనోతత్వశాస్త్ర నిపుణులు సుధీర్ సంద్ర, పాఠశాల ఇన్‌చార్జ్ ఆయేషా, విశ్రాంత సైనికులు భీమయ్య, గాంధీనగర్ పాఠశాల హెచ్ఎం వెంకటరాములు, ఇంగ్లిష్ మోటివేటర్ (యూఎస్ఏ) మార్టిన్ తదితరులు పాల్గొన్నారు.

‘పది’ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- నేటి నుంచి10వ తరగతి పరీక్షలు
- విద్య, పోలీసుశాఖ, ఆర్టీసీ విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి

శేరిలింగంపల్లి/రాయదుర్గం: పదవ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో విద్యా, ఆర్టీసీ, పోలీసు అధికారులు సమష్టిగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పరీక్షలు సజావుగా సాగేలా విద్యాశాఖ, ఇలాంటి ఇబ్బంది లేకుండా విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ అధికారులు, ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించేందుకు పోలీసు అధికారులు అవసరమైన చర్యలు తీసుకున్నారు. మండల పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించేలా వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించారు. కొందరు విద్యార్థులు, వారి కుటుంబసభ్యులు ఆదివారమే పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు.

25 సెంటర్లు.. 4,626 మంది విద్యార్థులు..

◆ శేరిలింగంపల్లి మండలంలో 13 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 83 ప్రైవేట్ స్కూల్స్‌లో కలిపి 4,626 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందుకుగాను 25 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు

◆ ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాల ఎదుట సీల్ కవర్‌లో ఉన్న పేపర్‌ను తీసేలా ఏర్పాటు చేశారు

◆ ప్రైవేటు స్కూల్స్‌లో ఇప్పటికే పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఉండగా, తాజాగా ప్రభుత్వ పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేశారు.

పరీక్షా కేంద్రాలు ఇవీ

- ◆ ఎంఎస్ఆర్ ఉన్నత పాఠశాల, నాగార్జున ఉన్నత పాఠశాల, విద్యావాణి ఉన్నత పాఠశాల, న్యూ నేషనల్ స్కూల్ చందానగర్
- ◆ అక్షయ ఫౌండేషన్ స్కూల్- నల్లగండ్ల
- ◆ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శేరిలింగంపల్లి
- ◆ విద్యానికేతన్ స్కూల్- తారానగర్
- ◆ శారదా విద్యానికేతన్, ది ఇండో ఇంగ్లిష్ ఉన్నత పాఠశాల మియాపూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మియాపూర్
- ◆ కేఏఆర్ విద్యాలయ- మదీనాగూడ
- ◆ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, న్యూబ్లూమ్ హైస్కూల్, శారదా హైస్కూల్ కొత్తగూడ
- ◆ విద్యా హైస్కూల్- అంజయ్యనగర్
- ◆ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవీఆర్ ఉన్నత పాఠశాల కొండాపూర్
- ◆ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గచ్చిబౌలి
- ◆ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్వాతి ఉన్నత పాఠశాల మాదాపూర్
- ◆ యునైటెడ్ హైస్కూల్, సేయింట్ ఇసాక్ అడ్వంట్ స్కూల్ న్యూ హాఫీజ్‌పేట్
- ◆ రాయదుర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాగార్జున ఉన్నత పాఠశాల రాయదుర్గం

పదవ తరగతి పరీక్ష వివరాలు.....

పరీక్ష సమయం-ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు

◆ 03-04-2023	సోమవారం	తెలుగు
◆ 04-04-2023	మంగళవారం	హిందీ
◆ 06-04-2023	గురువారం	ఇంగ్లిష్
◆ 08-04-2023	శనివారం	గణితం
◆ 10-04-2023	సోమవారం	సామాన్యశాస్త్రం
◆ 11-04-2023	మంగళవారం	సాంఘీక శాస్త్రం